## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు



కొత్తకోట : దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, అక్టోబర్ 19 : మండల కేంద్రంతోపాటు మండలంలోని అయా గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని పోచమ్మ దేవస్థానం, కన్యకాపరమేశ్వరి ఆలయంతోపాటు అంబేద్కర్ కాలనీ, గోపన్‌పల్లిలో అమ్మవారు గురువారం మహాచండీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం మండపాల దగ్గర బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.



మదనాపురం : లక్ష్మీదేవి అలంకరణలో..

**లలితాత్రిపుర సుందరీదేవీగా కన్యకా పరమేశ్వరి**

కొత్తకోట, అక్టోబర్ 19 : పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ నాగన్నసాగర్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి మాతను లలితాత్రిపుర సుందరీదేవీగా అలంకరించారు. భవానీమాతను మహాలక్ష్మీదేవీగా అలంకరించారు. దత్త కోటిలింగేశ్వర ఆలయంలో జ్ఞానాంభికను సరస్వతీదేవీగా అలంకరించి చిన్నారులకు విద్యాభ్యాసం చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్లు పద్మాఅయ్యన్న, సంధ్యరవీందర్‌రెడ్డి, కొండారెడ్డి, రాములుయాదవ్, తిరుపతయ్య, రామ్మోహన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు వహీద్, మిషేక్, బాబురెడ్డి పాల్గొన్నారు.

**లక్ష్మీదేవి అలంకరణలో..**

మదనాపురం, అక్టోబర్ 19 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలో వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని పెద్దమ్మవారిశాల, చిన్నమ్మవారిశాలలో ఐదోరోజు గురువారం లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శమిచ్చారు. పంచాయతన రామలింగేశ్వర, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాల్లో పంచామృతాభిషేకాలు, అష్టోత్తర, సహస్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెండ్యాల శ్రీనివాస్, సుచరిత దంపతులు రూ.1,71,000 వేలు అమ్మవారి అలంకరణకు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపిస్వామి, రామబ్రహ్మం, ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, సంతోశ్, ఆర్యవైశ్య సంఘం మండల మహిళా అధ్యక్షురాలు సరళాదేవి, సరస్వతి, ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పామాపురంలో మద్యం పట్టివేత

కొత్తకోట, అక్టోబర్ 19 : కొత్తకోట మండలం పామాపురంలో శ్రీనివాసులు కిరాణం దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా, పట్టుకుని కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన మద్యం విలువ రూ.8,500 ఉంటుందన్నారు.

## రైలు నుంచి జారిపడి మహిళ మృతి

మదనాపురం, అక్టోబర్ 19 : ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మహిళ మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ కథనం ప్రకారం.. గద్వాల పట్టణానికి చెందిన నేహా కౌసర్(26) హైదరాబాద్‌లో పనిచేస్తున్న తన భర్త వద్దకు వెళ్లేందుకు గురువారం కర్నూల్‌టౌన్– కాచిగూడ ప్యాసింజర్ రైలులో ప్రయాణం చేస్తూ అజ్జకొల్లు శివారులో ప్రమాదవశాత్తు జారిపడింది. ప్రయాణికులు గమనించి వనపర్తిరోడ్ స్టేషన్ మాస్టర్‌కు ఫిర్యాదు చేయగా, 108 అంబులెన్సులో వనపర్తి ప్రభుత్వ దవఖానకు తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం నేహా కౌసర్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ప్రజలంతా బీఆర్ఎస్‌వైపే..

- ప్రతిపక్షాలు తలకిందులు తపస్సు చేసినా గెలువరు
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటేయాలి
- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల
- తండాల్లో ఇంటింటి ప్రచారం

భూత్పూర్, అక్టోబర్ 19 : ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని, ప్రతిపక్షాలు తలకిందులుగా తపస్సు చేసినా గెలువలేరని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి మంజుల అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పిల్లిగుండు తండా, గెగ్యాతండా, వసూరాంతండా, నల్లగుట్ట తండా, రాందాస్‌తండాల్లో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. 65ఏండ్ల పాలనలో చేయలేని అభివృద్ధి కేవలం పదేండ్లలోనే సీఎం కేసీఆర్ చేసిచూపించారన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలోనే ఎక్కడా లేవన్నారు. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి పాలనను మీ చేతుల్లోకి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ పథకాలతోపాటు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజలు అండగా నిలిచి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహ్మాగౌడ్, వైస్ ఎంపీపీ నరేశ్‌గౌడ్, కౌన్సిలర్లు బాలకోటి, శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ అజీజ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, బీఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.



రాందాస్‌తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఆల మంజుల

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

దేవరకద్ర, అక్టోబర్ 19 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మండలంలోని గోపన్‌పల్లిలో ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచ్ రజితా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. గోపన్‌పల్లిలో ఎంపీటీసీ, సర్పంచ్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, దశరథ, కృష్ణ, యాదగిరి, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సత్యంసాగర్, రాము, రాధాకృష్ణ, యుగేందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి**

మూసాపేట(అడ్డాకుల) అక్టోబర్ 19 : కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అడ్డాకుల ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి కోరారు. అడ్డాకుల మండలంలోని పొన్నకల్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని ప్రజలకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా అడ్డాకుల, కందూరు, రాచాల, పెద్దమునగల్‌చేడ్, కాటవరం, తిమ్మాయిపల్లి, గుడిబండ, చిన్నమునగల్‌చేడ్, శాఖాపూర్, సుంకరామయ్యపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.



గోపన్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అల్లీపూర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న సర్పంచ్ రఘువర్ధన్





అడ్డాకులలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొత్తకోట : బావి వద్ద కూలీ పనులు చేస్తున్న వారి వద్దకు వెళ్లి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**మూసాపేటలో..**


మూసాపేట, అక్టోబర్ 19 : మూసాపేట మండల కేంద్రంతోపాటు, వేముల, జానంపేట, నిజాలాపూర్, నందిపేట, కొమిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, చక్రాపూర్, అచ్చాయపల్లి, తుంకినీపూర్, దాసరిపల్లి, పోల్కంపల్లి, సంకలమద్ది తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మె ల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోటలో..**

కొత్తకోట, అక్టోబర్ 19 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను గురువారం బీఆర్ఎస్ నేతలు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలో ఒకటి నుంచి 15వ వార్డుల్లో మ్యానిఫెస్టో అంశాలను ఓటర్లకు అవగాహన కల్పించారు. మండలంలోని పాలెం, రామానంతపురం, అమడబాకుల, రామకృష్ణాపురం, నాటవెల్లి, నాటవెల్లి తండాతోపాటు ప్రచారం చేశారు. కొత్తకోట పట్టణంలోని 6వ వార్డులో సంధ్య రవీందర్‌రెడ్డి బావిలో దిగిన కూలీలకు బీఆర్ఎస్ మ్యానిపెస్టోను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, బాబురెడ్డి, ప్రసన్నలక్ష్మి, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములుయాదవ్, సంధ్య, పద్మ, తిరుపతయ్య, ఖాజమైనొద్దీన్, రామ్మోహన్‌రెడ్డి, మహేశ్వరి, కోఆప్షన్ సభ్యులు మిషేక్, వహీద్, శ్రీనుజీ, మోహన్‌కుమార్, రామకృష్ణారెడ్డి, అలీం ఉన్నారు.

**ఆల హ్యాట్రిక్ పక్కా..**

మదనాపురం, అక్టోబర్ 19 : నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హ్యాట్రిక్ గెలుపు పక్కా అని రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ హనుమాన్‌రావు అన్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకులు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తరపున ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా పాల్గొన్నారు.



వేములలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు